ప్రజాశక్తి

ఆదివారం 12 అక్టోబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ నూతన పాలకవర్గం

దుర్గగుడి పాలకమండలి ప్రమాణ స్వీకారం

చైర్మన్‌గా బొర్రా రాధాకష్ణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నూతన పాలక మండలి శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమలో రాజగోపురం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఆలయ ఇఒ వి.కె. శీనా నాయక్ 16 మంది పాలక మండలి సభ్యులు, ఒక ఎక్స్ అఫీషియో సభ్యులు, ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులతో ప్రమాణం చేయించారు. అనంతరం చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఇద్దరు సభ్యులు చైర్మన్‌గా బొర్రా రాధాకష్ణ (గాంధీ)పేరును చైర్మన్‌గా ప్రతిపాదించారు. మిగిలిన సభ్యులు ఏకగ్రీవంగా బలపరిచారు. దీంతో బొర్రా రాధాకష్ణ చైర్మన్‌గా ఎన్నికైనట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. అనంతరం పాలక మండలి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో నూతన చైర్మన్, సభ్యులను ఆలయంలోకి తోడ్కోని వెళ్లి దుర్గమ్మ దర్శనం, ఆశీర్వచనం అందించారు. అనంతరం మహా మంటపం 6వ అంతస్తులో ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకష్ణ, ఈవో వీకే. శీనా నాయక్ మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కషి చేస్తామని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని వివరించారు. కొండ దిగువున నూతనంగా సమాచార కేంద్రాల ఏర్పాటు, సందర్శకుల కోసం కొత్త బ్యాటరీ వాహనాల ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, కొల్లు రవీంద్ర,

(మిగతా 2లో)

సిఐతో వాగ్వాదం ఘటనలో పేర్నిపై కేసు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మాజీ మంత్రి, వైసిపి సీనియర్ నేత పేర్ని నానిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రాజా తెలిపారు. మచిలీపట్నం పోలీసుస్టేషన్లో శుక్రవారం నాని తన అనుచరులతో కలిసి పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్ పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ మేరకు చిలకలపూడి స్టేషన్‌లో సెక్షన్ 353, 506 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వైసిపి మచిలీపట్నం పట్టణ అధ్యక్షులు మేకల సుధాకర్ అలియాస్ సుబ్బన్నను ఓ కేసు విచారణకు అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచేందుకు ప్రయత్నిస్తుండగా, అక్కడికి వచ్చిన పేర్ని నాని సీఐ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు సుబ్బన్నను తనతో పాటు పంపించాలని బెదిరింపు ధోరణిలో మాట్లాడారని తెలిపారు.

పెల్లుబికిన మహిళాగ్రహం

- కల్తీ మద్యానికి వ్యతిరేకంగా బాటిళ్లు ధ్వంసం
- శ్రీనివాస వైన్స్ షట్టర్లు మూసివేసి నిరసన
- సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర న్యాయ విచారణకు సిపిఎం, ఐద్వా, సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేసులో అసలు దోషులను అరెస్టు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంచలనం సష్టించిన తంబళ్లపల్లి మండలం ములకలచెరువు గ్రామంలో భారీగా తయారవుతున్న కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధన్‌రావుకు చెందిన విద్యాధరపురం చెరువు సెంటర్‌లోని శ్రీనివాస వైన్స్‌ను మూసివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఐద్వా, సీఐటీయూ ప్రజా సంఘాలు ఆధ్వర్యాన శనివారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదిస్తూ నిరసన ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస వైన్స్ షాప్ ముట్టడి నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో కల్తీ మద్యం కేసు సంచలనం సష్టించినా ఇవేమీ పట్టనట్లుగా శ్రీనివాస వైన్స్ మద్యం అమ్మకాలు కొనసాగించడంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కల్తీ మద్యం సేవించి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, అయినా శ్రీనివాస వైన్స్ యథేచ్ఛగా మద్యం అమ్మకాలు కొనసాగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షాపులోని మద్యం సీసాలను నడిరోడ్డుపై ధ్వంసం చేసి మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్ రావు నిర్వహణలో నడుస్తున్న శ్రీనివాస వైన్స్ పై ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబురావు, సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.సరోజ, జిల్లా నాయకురాలు గాదె ఆదిలక్ష్మి తదితరులు మాట్లాడుతూ కల్తీ మద్యం కేసులో అసలు సూత్రధారులు, పాత్రదారులను అరెస్టు చేయకుండా కూటమి ప్రభుత్వం నాటకమాడుతోందన్నారు. కల్తీమద్యం తయారు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కల్తీ మద్యం తాగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా కూటమినేతల చోద్యం చూస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం జె (జగన్) బ్రాండ్ పేరిట అక్రమంగా మద్యం వ్యాపారం సాగించిందన్నారు. విద్యాధరపురం శ్రీనివాస వైన్స్ లో కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా ఎక్సైజ్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు.



విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్ వద్ద మద్యం బాటిళ్లు ధ్వంసం చేస్తున్న మహిళలు; చిత్రంలో బాబురావు, సత్యబాబు, సరోజ, ఆదిలక్ష్మి తదితరులు

తీగ లాగితే డొంక కదిలినట్లు తంబాళ్లపల్లి ములకలచెరువు కల్తీ మద్యం కేసు వ్యవహారం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంతో ముడిపడి ఉండటమే కాకుండా నగరంలోని విద్యాధరపురం చెరువు సెంటర్లో శ్రీనివాస వైన్స్ అడ్డగోలుగా కొనసాగిస్తున్న కల్తీ మద్యం అమ్మకాలపై తీసుకున్న చర్యలు ఏంటో బహిరంగపర్చాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస వైన్స్ లైసెన్స్ అని రద్దు చేయాలని కోరారు. ఎక్సైజ్ శాఖ అధికారులు శ్రీనివాస వైన్స్ దుకాణాన్ని మూసే వరకు కదిలేది లేదు అంటూ వైన్ షాప్ ఎదుటే బయట అయితయించి బయట ఇచ్చి బైఠాయించి ఆందోళనకు దిగారు. నకిలీ మద్యం దందాపై సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర న్యాయవిచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులు రద్దు చేయాలని కోరారు. దీంతో భవానీపురం ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు అక్కడికి చేరుకొని ఎక్సైజ్ శాఖ అధికారులతో మాట్లాడ్డారు. శ్రీనివాస వైన్స్ సీజ్‌తోపాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు హామీ ఇవ్వడంతో శ్రీనివాస వైన్స్ ఎదుట ఆందోళన విరమించారు. నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు వెంకటరత్నం, శేషు మణి, కె వరలక్ష్మి., రమాదేవి, జి వెంకట్రావు, ఇవి నారాయణ, ఎస్.సుబ్బారెడ్డి, ఎండి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మందకొడిగా రిజిస్ట్రేషన్లు

- రాజధానిలో తగ్గిన లావాదేవీలు
- మలి విడత భూ సమీకరణపై అయోమయం
- కొత్త ప్రాజెక్టులపై ఇంకా అస్పష్టతే



ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని పరిసర ప్రాంతాల్లో భూముల క్రయ విక్రయాలు మందగించాయి. రాజధాని ప్రాంతంలో భూ యజమానులు భారీగా ధరలు పెంచడంతో 29 గ్రామాల పరిధిలో రిజిస్ట్రేషన్లు గత ఆరు నెలలుగా పూర్తిగా తగ్గిపోయాయి. రాజధానికి అనుబంధంగా ఔటర్‌రింగు రోడ్డు, అమరావతి – అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాదు– విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, అమరావతికి రైల్వేలైను, అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి ఏ ప్రాంతంలో ప్రభుత్వం భూములు తీసుకుంటుందో స్పష్టత లేకపోవడంతో క్రయ విక్రయదారుల్లో అయోమయం నెలకొంది. రాజధాని విస్తరణ పేరుతో మరో 44 వేల ఎకరాల భూమిని సమీకరణ ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి తీసుకుంటుందని ప్రచారం జరగడంతో గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో క్రయ విక్రయాలు గత కొన్ని నెలలుగా సగానికి పైగా తగ్గాయని అధికార వర్గాలు తెలిపాయి. రాజధాని పరిధిలోని మందడం, తుళ్లూరు, ఆనంతవరం సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో రోజుకు రెండు నుంచి నాలుగు లోపు జరుగుతున్నాయి. అయితే వీటితో పాటు రాజధానిలో భూములు ఇచ్చిన రైతులకు సిఆర్‌డిఏ ద్వారా రిటర్నబుల్ ప్లాట్లుకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు కొన్ని చేస్తున్నారు. మిగతా అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో 2024–25లో జరిగిన రిజిస్ట్రేషన్ల కన్నా గత ఆరు నెలల కాలంలో తగ్గాయి. గతేడాది కూడా రాజధాని అమరావతి గ్రామాల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య తక్కువగా నమోదు కాగా ఇతర ప్రాంతాల్లో కొనుగోళ్లు పెరిగాయి. ఈ ఏడాది గుంటూరు జిల్లాలోని 18 మండలాల్లో తగ్గాయి. తాజా రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడంతో పాటు రెండు జిల్లాల పరిధిలోకి పలు ప్రాంతాల్లో కొన్ని ప్రాజెక్టులు వస్తున్నాయన్న సమాచారంతో ఏయే ప్రాంతాల్లో ఏ ప్రాజెక్టుకు ప్రభుత్వం భూములు ఎంత వరకు తీసుకుంటుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ఎవరికి వారు ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు. 24 గ్రామాలల్లో 44 వేల ఎకరాల సమీకరణ ఉంటుందని తొలుత ప్రకటించినా కొన్ని గ్రామాల నుంచి రైతుల్లో విముఖత వ్యక్తం కావడం, తొలి విడత భూ సమీకరణలో భూములు ఇచ్చిన వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చిన తరువాతే మలి విడత సమీకరణ చేయాలని టిడిపి కూటమి నాయకుల నుంచే వత్తిడి రావడంతో ప్రస్తుతం ఈ ప్రక్రియ ముందుకు కదలడం లేదు. దీంతో సాధారణంగా జరగాల్సిన క్రయ

(మిగతా 2లో)



జెండాలు, తోరణాలతో ముస్తాబైన కొండపల్లిలోని వేదిక ప్రాంతం

నేటి నుండి సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 12వ మహాసభ ఈనెల 12, 13 తేదీల్లో జరగనుంది. ఆదివారం ప్రారంభం కానున్న మహాసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి బి కాలనీ ఆడిటోరియంలో మహాసభ జరగనుంది. ఈనేపథ్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్, కొండపల్లి బికాలనీ వద్ద నుండి ఆడిటోరియం ప్రాంగణం వరకు సిఐటియు తోరణాలతో అలంకరించారు. అతిధులకు స్వాగత బ్యానర్లు ఏర్పాటు చేశారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ రంగాలకు చెందిన 300 మంది ప్రతినిధులుగా హాజరు కానున్నారు.



మందకొడిగా రిజిస్ట్రేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

విక్రయాలు కూడా మందగించాయి. ఇదే సమయంలో పలు గ్రామాల్లో అనధికార లే అవుట్లు వెలిశాయి. రాజధాని బయట భారీగా వ్యాపారం జరిగితే తమ పరిస్థితి ఏమిటని సిఆర్‌డిఎ అధికారులపై రాజధాని రైతులు వత్తిడి తేవడంతో పలు గ్రామాల్లో అధికారులు ఇటీవల అనధికార లే అవుట్లను కూల్చివేశారు. మారిన పరిస్థితులో మళ్లీ అధికార లే అవుట్లు వెలుస్తున్నాయి. మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ, పెదకాకాని, గుంటూరు రూరల్, తెనాలి, దుగ్గిరాల, పొన్నూరు, చేబ్రోలులో ప్రస్తుతం లావాదేవీలు స్వల్పంగా జరుగుతున్నాయి. పల్నాడు జిల్లాలో అమరావతి, క్రోసురూ, పెదకూరపాడు, సత్తెనపల్లి, నరసరావుపేట, మద్దపాడు, నాదెండ్ల, వినుకొండ, శ్యావల్యాపురం తదితర ప్రాంతాల్లో గత ఏడాది కన్నా ఈ ఏడాది మందగించాయి.

బెల్ట్ షాపులు ఎత్తివేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - వీరులపాడు : బెల్ట్ షాపుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, వ్యవసాయ కార్మికుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ చాంద్ బేగం ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను తొలగించాలని, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే మద్యం షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెల్ట్‌షాపులకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని కోరారు.

దుర్గగుడి పాలక మండలి ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్ఎ సుజనా చౌదరి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొని నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా గాంధీ, సభ్యులను అభినందించారు.

సర్టిఫికెట్లు పోయినవి

కోదూరు మండలం, లింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన మాదాసు వెంకట భాస్కరరావు తండ్రి రాంబాబు కు చెందిన 10వ తరగతి, పలిటెక్నిక్ డిప్లమో, బి.టెక్ సర్టిఫికెట్లు, మార్కుల లిస్టులు పోయినవి. ఇటీవల తన కుమారుడు వెంకట భాస్కరరావుకు చెందిన సర్టిఫికెట్లు జిరాక్స్ తీయించేందుకు లింగారెడ్డిపాలెం నుండి నాగాయలంక వెళ్లి అక్కడ జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా నాగాయలంకలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీసు స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా 7569133941 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి తెలియపరచగలరు.

ఇట్లు.
మాదాసు రాంబాబు, కుమారుడు వెంకట భాస్కరావు
లింగారెడ్డిపాలెం, కోదూరు (మండలం), కృష్ణా జిల్లా.
సెల్ -7569133941

పేరు మార్పు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయున ఏమనగా ఎన్.ఎల్.సుబ్రమణి, C/O లక్ష్మణరా డోర్ నెం. 41- 26- 16/1, రజక వీధి, కృష్ణలం విజయవాడ, ఎన్‌టిఆర్ జిలాలో నివసిస్తున్న నా పే ఎన్.ఎల్.సుబ్రమణి నుండి నీలపు వెంక సుబ్బయ్యగా మార్చుకుంటున్నాను. కావునా పత్రి ముఖంగా మీ అందరికీ తెలియజేయుచున్నాను.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
I.A. No. 283/2025 in O.S. No. 157/2017

Between :
Nannamu Prabhu Das ... Plaintiff
And
Kurumella Suwarna Bai and others ..... Defendants

D9) 1) Nannamu Harileela, W/o Sudeesh, D/o. (Late) Nannamu Chandra Mouli, R/o D.No. 28-25-11, Nasrulla khan Street, Arundel Pet, Vijayawada.
D10) 2) Nannamu Hari Kishan, S/o late Nannamu Chandra Mouli, R/o D.No. 28-25-11, Nasrulla khan Street, Arundel Pet, Vijayawada.
D11) 3) Nannamu Hari Deep Mouli, S/o Late Chandra Mouli, R/o D.No. 28-25-11, Nasrulla khan Street, Arundel Pet, Vijayawada.

పై నెంబరు గల దావాను వాదిగారు ప్రతివాదులైన 9, 10,11 వారలపై పార్టీషన్ దావా వేసివుఆన్నరు. సదరు ప్రతివాదులైన 9, 10, 11 వారలు శ్రీ కోర్టువారి నోటీసులు తీసుకొనక జాప్యం చేయుచున్నారు. సదరు ప్రతివాదులైన 9, 10, 11 హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 23-10-2025కి వాయిదా వేసినారు. కావున ప్రతివాదులైన 9, 10, 11 వారలు ది. 23-10-2025 ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల వారి పరోక్షంగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా : 23-10-2025

ఇట్లు
టి.అజయ్‌కుమార్,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ నెం. 99480 77602.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT VIZIANAGARAM
ARBITRATION CLAIM PETITION NO.06/2025

BETWEEN:
M/S Shriram Chits (India) Pvt Ltd, Vizianagaram Branch-I, Rep by its Junior Manager. **.... DISPUTANT**
VERSUS
SUBSCRIBER
Gopidesi Madhava & others
GUARANTOR
OP2) Boddu Venkata Rao, S/o Naga Bhushanam, Hindu, aged about 46 years, working as Mandal Revenue Inspector, Gannavaram (mdl), Krishna (dist)
. . . OPPONENT

NOTICE

పై నెంబరు దావా మీ నుండి దావా సొమ్ము మరియు ఖర్చులు రాబట్టుకొనే నిమిత్తం పై ఆర్బిట్రేటర్ వద్ద వాది దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో తే **12-11-2025** ది ఉ॥ గం॥ **10.30** గం॥లకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా లాయరు ద్వారా గాని హాజరై మీ వాదన తెలియజేసుకోవలెను. లేని యెడల ఆర్బిట్రేటర్ వారు పైదావా మీ పరోక్షమున తీర్మానించడ మగునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

డివిజినల్ మేనేజర్
శ్రీరామ్‌చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, విజయనగరం

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM. II ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD
MVOP.NO 597 OF 2025

Between:
1. Mangi AND Others. ...Petitioners
And
Bitla Srikanth Reddy ...Respondents

To,
1. Bitla Srikanth Reddy S/o Shekar Reddy Aged: Major, Occ: Business/ Owner of Lorry bearing No. AP 16 TE 4989 R/o H.No.9-33/1, Near TTD Kalyan Mantapam, Nandigama Mandal, NTR Dist, AP-521185 ...Respondents 1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **20 -11-2025.**at **10.30** am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

M/S. P. CHANDRA MOULI
SMT. ARUNDATHI
P.PANDU RANGA SWAMY
Advocates,
H.No. 8-1-58/5, Bangaru Enclave, Jyothinagar, Karmanghat, Hyderabad

---

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE; C.C.C. AT HYDERABAD
I.A.No. 202 of 2023
IN
O.S. No. 727 of 2016

BETWEEN:
Ch. Mallikarjuna Rao . . . Petitioner/Plaintiff
AND
Md. Yaqoob (died per L.Rs) & others . . . Respondents/Defendants

NOTICE

1. Mrs. Jabeen Beguam, (Respondent/ W/o late Md. Yaqoob, aged major, Proposed Defendant No.3) R/o H. No. 74-6/6-1/17, Ganesh Road, Veerasavarakar street, Ayyappa Nagar, Patamata, Vijayawada, NTR District, A.P
2. Md. Ibraheem, (Respondent/ S/o Not know to the Plaintiff, aged major, Proposed Defendant No.4) R/o H. No. 74-6/6-1/17, Ganesh Road, Veerasavarakar street, Ayyappa Nagar, Patamata, Vijayawada, NTR District, A.P

That the Petitioner/Plaintiff has filed the above Suit against the Respondents/ Defendants herein for Recovery of Amount. The present IA is filed to set-aside the Abatement against the 1 st Defendant in O.S.No. 727 of 2016. In spite of sending Notices to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble II Senior Civil Judge, City Civil Court at Hyderabad on 25-09-2025 was pleased to order substitute service through this Newspaper publication to give proper notice to you. Further you are informed that the above matter is posted to 27-10-2025. Hence, this notice to you for your appearance either in person or through an Advocate at **10-30** a.m. on **27-10-2025.** In the event of your non-appearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
Sd/- **C.S.N. RAJU**
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF,
103, NIRVANA APARTMENTS,
PAVANI ESTATES COMPLEX,
KHAIRATABAD, HYDERABAD.
PH: 040 - 23313927.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE C.C.C. AT :: HYDERABAD
I.A.No. 203 of 2023
IN
O.S. No. 727 of 2016

BETWEEN:
Ch. Mallikarjuna Rao . . . Petitioner/Plaintiff
AND
Md. Yaqoob (died per L.Rs) & others . . . Respondents/Defendants

NOTICE

1. Mrs. Jabeen Beguam, (Respondent/ W/o late Md. Yaqoob, aged major, Proposed Defendant No.3) R/o H. No. 74-6/6-1/17, Ganesh Road, Veerasavarakar street, Ayyappa Nagar, Patamata, Vijayawada, NTR District, A.P
2. Md. Ibraheem, (Respondent/ S/o Not know to the Plaintiff, aged major, Proposed Defendant No.4) R/o H. No. 74-6/6-1/17, Ganesh Road, Veerasavarakar street, Ayyappa Nagar, Patamata, Vijayawada, NTR District, A.P

That the Petitioner/Plaintiff has filed the above Suit against the Respondents/ Defendants herein for Recovery of Amount. The present IA is filed to bring the Legal Heirs of the 1 st Defendant Md.Yaqoob as the Defendants 3 & 4 in O.S.No. 727 of 2016 and for consequential amendments in the main Suit. In spite of sending Notices to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble II Senior Civil Judge, City Civil Court at Hyderabad on 25-09-2025 was pleased to order substitute service through this Newspaper publication to give proper notice to you. Further you are informed that the above matter is posted to 27-10-2025. Hence, this notice to you for your appearance either in person or through an Advocate at **10-30** a.m. on **27-10-2025.** In the event of your non-appearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
Sd/- **C.S.N. RAJU**
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF,
103, NIRVANA APARTMENTS,
PAVANI ESTATES COMPLEX,
KHAIRATABAD, HYDERABAD.
PH: 040 - 23313927.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE; C.C.C. AT HYDERABAD
I.A.No. 201 of 2023
IN
I.A.S.R. No. 932 of 2023
IN
O.S. No. 727 of 2016

BETWEEN:
Ch. Mallikarjuna Rao . . . Petitioner/Plaintiff
AND
Md. Yaqoob (died per L.Rs) & others . . . Respondents/Defendants

NOTICE

1. Mrs. Jabeen Beguam, (Respondent/ W/o late Md. Yaqoob, aged major, Proposed Defendant No.3) R/o H. No. 74-6/6-1/17, Ganesh Road, Veerasavarakar street, Ayyappa Nagar, Patamata, Vijayawada, NTR District, A.P
2. Md. Ibraheem, (Respondent/ S/o Not know to the Plaintiff, aged major, Proposed Defendant No.4) R/o H. No. 74-6/6-1/17, Ganesh Road, Veerasavarakar street, Ayyappa Nagar, Patamata, Vijayawada, NTR District, A.P

That the Petitioner/Plaintiff has filed the above Suit against the Respondents/ Defendants herein for Recovery of Amount. The present IA is filed to condone the delay of 583 days in filing the above IASR No. 932 of 2023 in O.S.No. 727 of 2016. In spite of sending Notices to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble II Senior Civil Judge, City Civil Court at Hyderabad on 25-09-2025 was pleased to order substitute service through this Newspaper publication to give proper notice to you. Further you are informed that the above matter is posted to 27-10-2025. Hence, this notice to you for your appearance either in person or through an Advocate at **10-30 a.m.** on **27-10-2025.** In the event of your non-appearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
Sd/- **C.S.N. RAJU**
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF,
103, NIRVANA APARTMENTS,
PAVANI ESTATES COMPLEX,
KHAIRATABAD, HYDERABAD.
PH: 040 - 23313927.

IN THE COURT OF THE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE (MACT), KAKINADA
M.V.O.P. No. 214 / 2022

Between:
Tibirisetti Nikhitha & others ...Petitioners
and
Rajulapati Ramu & others ...Respondents

R6: Gandham Dhanya Lakhsmi, W/o. (late) G.Ravindra Vara Prasad, HIndu, aged 45 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.
R7: Gandham Lokesh, S/o. (late) G.Ravindra Vara Prasad, Hindu, aged 24 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.
R8: Gandham Tulasamma, W/o. (late) G.Koteswara Rao, HIndu, aged 75 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.

పై నెంబరు పిటిషన్‌లో 6, 7, 8 రెస్పాండెంట్స్‌లకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చిక్కాల వీరవెంకట సత్యనారాయణ (అబ్బు)
అడ్వకేటు, రామారావుపేట, కాకినాడ
సెల్: 9848252425

IN THE COURT OF THE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE (MACT), KAKINADA
M.V.O.P.No.215 / 2022

Between:
Tibirisetti Nikhitha & others ...Petitioners
and
Rajulapati Ramu & others ...Respondents

R6: Gandham Dhanya Lakhsmi, W/o. (late) G.Ravindra Vara Prasad, HIndu, aged 45 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.
R7: Gandham Lokesh, S/o. (late) G.Ravindra Vara Prasad, Hindu, aged 24 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.
R8: Gandham Tulasamma, W/o. (late) G.Koteswara Rao, HIndu, aged 75 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.

పై నెంబరు పిటిషన్‌లో 6, 7, 8 రెస్పాండెంట్స్‌లకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చిక్కాల వీరవెంకట సత్యనారాయణ (అబ్బు)
అడ్వకేటు, రామారావుపేట, కాకినాడ
సెల్: 9848252425

IN THE COURT OF THE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE (MACT), KAKINADA
M.V.O.P. No. 216 / 2022

Between:
Tibirisetti Nikhitha ...Petitioner
and
Rajulapati Ramu & others ...Respondents

R6: Gandham Dhanya Lakhsmi, W/o. (late) G.Ravindra Vara Prasad, HIndu, aged 45 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.
R7: Gandham Lokesh, S/o. (late) G.Ravindra Vara Prasad, Hindu, aged 24 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.
R8: Gandham Tulasamma, W/o. (late) G.Koteswara Rao, HIndu, aged 75 yrs., D.No.13-141, Tulasi Nagar, 3rd Road, Kanuru, Vijayawada - 520007, Krishna District.

పై నెంబరు పిటిషన్‌లో 6, 7, 8 రెస్పాండెంట్స్‌లకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చిక్కాల వీరవెంకట సత్యనారాయణ (అబ్బు)
అడ్వకేటు, రామారావుపేట, కాకినాడ
సెల్: 9848252425

KONDAPALLI MUNICIPALITY : KONDAPALLI

Tender Notice No : 260, 261, 262 i 2025-E2 **Dt. 10-10-2025**

e-Procurement Tender Notice

1. No. of Works	: 3 No
2. Total value of Works	: Rs.29,74,000.00
3. Bid Document Download Starting Date	: 11-10-2025, 11.00AM
4. Bid Document Download End Date	: 14-10-2025, 3.00 PM
5. Last Date & Time for receipt of bids	: 14-10-2025, 03.30 PM
6. Bid Opening date	: 14-10-2025, 03.31 PM

S.NO.	NAME OF THE WORK	AMOUNT
1.	Providing Furniture and Electrical work to the council hall and chairman Chamber at Kondapalli municipality building in kondapalli municipality.	Rs.9,87,000.00/-
2	Providing Air conditioners, Lights and roofing to the Council hall and Chairmal Chamber at kondapalli Municipal building in kondapalli Municipality.	Rs.9,97,000.00/-
3.	Renovation ad repairs to the Council hall and Chairman Chamber of kondapalli Municipal office Building in Kondapalli Municipality	Rs.9,99,000.00/-

Further details can be seen @ e-Procurement market place at www.tender. apeprocurement.gov.in

Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY : KONDAPALLI



సమావేశంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

ఆక్వా రైతులను ఆదుకోవాలి : రైతుసంఘం

ప్రజాశక్తి- బంటుమిల్లి : కత్తివెన్ను మండలం రైతు సంఘం మహాసభ కత్తివెన్ను సెంటర్లో కూనసాని రాంబాబు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావే శానికి ఆహ్వానితులుగా మత్స్య కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి బసవాని నీలాజలం విచ్చేసి సందేశం ఇచ్చారు. ఈ సమావేశంలో కార్యదర్శి నివేదికను కూనసాని రాంబాబు ప్రవేశపెట్టారు. తదనంతరం ఈ మహాసభలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నడకుదిటి ఏడుకొండలు, కార్య దర్శిగా కూనసాని రాంబాబు , ఉపాధ్యక్షులుగా అర్జం పూడి రంగారావు ,ఉప కార్యదర్శిగా పులగం వెంకట్రా మయ్య, కమిటీ సభ్యులుగా పుప్పాల నరసింహారావు, పుప్పాల సత్యనారాయణ, కూనసాని వీరబాబు, చేకూరి శివయ్య, నడకుదుటి ఆంజనేయులు,పట్టపు ఏసుబాబు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కూనసాని శీనివాసరావు, లక్ష్మీపురం సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం , కూనసాని నాగ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలో ఈ సంవత్సరం దాళ్వా పంటకు వరిసాగుకి ప్రభుత్వ అను మతి ఇవ్వా లని, ఆక్వా రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకో వాలని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేశారు.

పాఠశాలకు ఆట వస్తువులు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : జన్మస్థలం, విద్యనభ్య సించిన పాఠశాల అభివద్ధికి తోచిన విదంగా సహాయం చేస్తానని వెల్లంకి ఫుడ్స్ అధినేత వెల్లంకి శంకరరావు అన్నారు. కలవపాములలో మండల పరిష త్ మోడల్ ప్రైమరీ స్కూల్లకు లక్ష రూపాయలు విలువచేసే ఆట వస్తువులు, పరిక రాలు, వ్యాయామానికి ఉపయోగపడే వివిధ పరికరాలు అందజేసి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక అభివద్ధికి, మానసిక ఉల్లాసాని క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఇదేపాఠశాలలో విద్యనభ్య సిం చి ఉన్నతస్థాయికి చేరుకున్న తాను పాఠశాల అభి వద్ధికి తోడ్పడాలన్న ఉద్దేశంతో వి ద్యార్థులకు ఉపయోగపడేలా క్రీడా వస్తువులు, పరికరాలు, విద్యార్థులకు సైనిక దుసు బిలు, గోడలపైన చిత్రాలు సమకూర్చానని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు బాదర్ల భారతీలక్ష్మి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు కామా మోక్షభాగ్యం, సుధాకర్ రావు పాల్గొన్నారు.

మద్యం షాపులు తనిఖీ



షాపులు తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం సంఘటన నేపథ్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 21 మద్యం షాపులను, ఏడు బార్లను సిఐ ,ఎస్ఐ నేతత్వంలో రెండు బందాలుగా ఏర్పడి శనివారం తనిఖీలు నిర్వహించారు. వైన్స్, బార్ షాప్ లలో ఉన్న బాటిల్స్ ను సీల్స్ కోడ్, ఏపీ టాట్ కోడ్ తో మొబైల్ యాప్స్ తో కోడ్ లను క్షుణ్ణంగా తనిఖీ చేసి బాటిల్స్ ఏ డిపో నుండి ఏ షాపుకు సప్లై చేయబడిందో మొదలగు వివరాలను నమోదు చేశారు. చెక్ చేసిన మద్యం బాటిల్ సంబంధిత షాప్ కు సంబంధించిన లేవా అని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆల్కహాల్ కిట్టు ద్వారా మద్యం నాణ్యతను పరిశీలించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం 21 షాపుల నుండి 15 లిక్కర్ శాంపిల్స్ లను అదే విధంగా ఏడు బార్ల నుండి 7 శాంపిల్స్ ను కెమికల్ ఎనాలసిస్ ల్యాబ్ కు పంపించారని, సేకరించిన శాంపిల్స్ రిపోర్ట్‌లో ఎటువంటి డైల్యూషన్ లేదని అధికారులు తెలిపారు. మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని మద్యం షాపులు, బార్లు నిరంతరం అధికారుల నిఘాలో ఉంటాయనీ జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు గంగాధరరావు, చాగలమర్రి భార్గవ ప్రకటన ద్వారా తెలిపారు.

'మామూళ్ల మత్తులో ఎక్సైజ్' కథనంలో వాస్తవం లేదు

- కంచికచర్ల ఎక్సైజ్ సిఐ అఫ్రెషపున్నీసా బేగం

ప్రజాశక్తి - కంచికచర్ల : ఈనెల 11వ తేదీన 'మామూళ్ల మత్తులో ఎక్సైజ్' శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనంలో వాస్తవంలేదని కంచికచర్ల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అఫ్రెషపున్నీసా బేగం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవి పేర్కొన్నారు. తమ శాఖ చట్టబద్ధమైన విధానాలతో, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. బెల్ట్‌షాపులు, అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. అక్రమ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే చర్యలు తీసుకుంటూ నిందితులపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. తాను గత ఏడాది అక్టోబర్‌లో కంచికచర్ల స్టేషన్ సిఐగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు అనేక కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఏడు తెలంగాణా మద్యం కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేశామని, 579 బాటిళ్లు ధ్వంసం చేశామని తెలిపారు. అలాగే 100 ఎపి మద్యం కేసులు (బెల్ట్‌షాపులు) నమోదు చేసి 100 మందిని అరెస్టు చేశామని, 920 మద్యం బాటిళ్లు ధ్వంసం చేశామని తెలిపారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 43 మందిపై కేసులు నమోదు చేసి నిందితులను ఆయా మండలాల తహశీల్దార్ల ఎదుట హాజరుపరచినట్లు తెలిపారు. తమకు వచ్చే సమాచారం మేరకు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. తమ స్టేషన్ పరిధిలో కాంట్రాక్టు ఉద్యోగులెవరూ లేరని తెలిపారు.

చల్లపల్లికి స్వచ్ఛ పంచాయతీ అవార్డురావడం గర్వకారణం : సర్పంచ్

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ పంచాయతీగా స్వచ్ఛంద రాష్ట్ర అవార్డు సాధించటం చల్లపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం అని సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి అన్నారు. శనివారం స్వచ్ఛ చల్లపల్లి 3618వ రోజు గ్రామపంచాయతీ ఈవో పీవీ మాధవేంద్రరావు, సానిటరీ ఇన్ స్పెక్టర్ సూర్యప్రసాద్, సచివాలయం ఉద్యోగులతో కలిసి పాల్గొని స్వచ్ఛ కార్యకర్తలతోకలసి స్వచ్ఛ సేవలు అందించారు. జాతీయ రహదారిపై కాసానగర్ జంక్షన్ సమీపంలో కార్యకర్తలు స్వచ్ఛ సేవలు చేశారు. ఈ సందర్భంగా పైడిపాముల కష్ణకుమారి మాట్లాడుతూ డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతుల నేతత్వంలో జరుగుతున్న స్వచ్ఛ సేవా యజ్ఞం రాష్ట్రంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంతో చల్లపల్లి రూపురేఖలు మారాయి అన్నారు. స్వచ్ఛ కార్యకర్తలు నిస్వార్థ సేవలు, పారిశుద్ధ కార్మికుల సేవలు, స్వచ్ఛ ఉద్యమ స్ఫూర్తి పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది సహకారం స్వచ్ఛ ఆంధ్ర అవార్డు సాధించేందుకు దోహదపడ్డాయన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ పద్మావతి,, డాక్టర్ మాలంపాటి గోపాలకష్ణయ్య, ప్రాతూరి శాస్త్రి, కడప గురవయ్య, సజ్జా ప్రసాద్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శనివారం విజయవాడలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను కలిశారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన సభలో ఉప ముఖ్య మంత్రిని కలసి భారతదేశ ఆయుర్వేద వైద్య రంగా పునరు జీవనానికి కృషిచేసిన కీర్తిశేషులు దివి గోపాలచార్యులు జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించినట్లు తెలిపారు. ఇటీవల గోపాలచార్యులు స్వగ్రామం నాగాయలంక మండలం భావదేవరపల్లి లో గోపాలచార్యులు నూతన విగ్రహం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కి తెలిపినట్లు బుద్ధ ప్రసాద్ చెప్పారు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు : వైసిపి



ప్రజాశక్తి-కంకిపాడు : వైసిపి మున్సిపాలిటీ డివిజన్ కమిటీలు ఏర్పాటు చేయాలని, పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయా లని పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి సూచిం చారు. కానూరులోని వైసిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో తాడిగడప మున్సిపాలిటీ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడానికి ఎవరు అధైర్య పడనవసరం లేదని, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కు సంబందించిన ప్రజా ఉద్యమం బ్రోచర్ ని ఆవిష్కరించారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 17 మెడికల్ కాలేజీలు తెచ్చి జగన్ విద్యా వైద్య రంగాలలో చరిత్ర సష్టించారని, కానీ కూటమి ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు డాక్టర్లు అయ్యే కలను దూరం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు సేకరించి గవర్నర్‌కు సమర్పించి కూటమి మోసాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ పరిశీలకులు అవుతు శ్రీనివాస రెడ్డి,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు వేమూరి బాలకష్ణ, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



బాణాసంచా స్వాధీనం చేసుకున్న గుడివాడరూరల్ పోలీసులు

పలుచోట్ల అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచా స్వాధీనం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ము లూరు గ్రామంలో అక్రమంగా నేల టపాసులు, ఉల్లిపాయ టపాసులు తయారు చేసే వారిపై వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద ఉన్న మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తాలూకా సిఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు తెలిపారు. కష్ణా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ సాగర్ నాయుడు ఆదేశాల మేరకు గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి.ధీరజ్ వినిల్ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ సిఐ ఆధ్వర్యంలో బొమ్ములూరు గ్రామంలో శనివారం తెల్లవారు ఝామున కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ క్రమంలో నాలుగు మూటలు ఉల్లిపాయ టపాసులు, దానిని తయారు చేసేందుకు ఉపయోగించే సామాగ్రి అలాగే ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చే విధంగా ఎవరైనా మందు గుండు సామాగ్రి ఉపయోగించిన,తయారుచేసిన నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సోమేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ ఎస్సై ఎన్.చంటిబాబు, ట్రైనీ ఉమెన్ ఎస్సై కుమారి టి.లోకేశ్వరి, గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ, గుడ్లవల్లేరు ట్రైనీ ఎస్సై పి దుర్గా ఆంజనేయులు, 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫైర్ క్రాకర్స్ స్వాధీనం

గుడివాడ పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురం నందు గుడివాడ టూ టౌన్ సిఐ జెఆర్‌కె హనీష్ తన సిబ్బందితో మధ్యవర్తుల సమక్షంలో బొగ్గవరపు దినేష్ కన్నా ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి ఫైర్ క్రాకర్స్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

కొక్కిలిగడ్డలో మందుగుండు సామాగ్రి స్వాధీనం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల వ్యాప్తంగా అనుమతులు లేకుండా ఎక్కడైనా సరే ముందు గుండు సామగ్రి అమ్మిన, నిలువ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు. మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామంలో అనుమతులు లేకుండా ముందుగుండు సామగ్రి తయారు చేస్తున్నారని సమాచారంతో స్థానిక పోలీసులతో కలిసి ఎస్సై సత్యనారాయణ ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కొక్కిలిగడ్డ గ్రామానికి చెందిన కేసన వెంకటేశ్వరరావు నివాసం వద్ద 24 వేల రూపాయల విలువ చేసే ముందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. 1025 తాటాకు టపాకాయలు, 9 కేజీల పొటాషియం, రెండు కేజీల వత్తుల ముందు, మొత్తం 9 బస్తాల్లో ఉన్న టపాకాయలను స్వాధీనం చేసుకుని, వాటిని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే గ్రామాల్లో అక్రమంగా ముందు గుండు సామగ్రి తయారు చేసిన, నిలువచేసిన సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

పేర్ని నానిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మంత్రి పేర్ని నాని, అతని అనుచరులపై కేసు పెట్టి జిల్లా నుంచి బహిష్కరించాలని అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం టిడిపి నాయకులు అవనిగడ్డ సెంటర్లో పేర్ని నానికి వ్యతిరేకంగా నిరసన తెలిపి నినాదాలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేసి వెంటనే పేర్ని నాని పై కేసు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.





మంచినీటి రిజర్వాయర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ వన్ పరిధిలోని 46వ డివిజన్ భీముని వారిపేట కొండ ప్రాంతంలో యానాదుల బజార్‌లో 455 కిలో లీటర్ల మంచినీటి రిజర్వాయర్‌ను శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్కిల్ వన్ పరిధిలోని కొండ ప్రాంతాలలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు నూతనంగా తాగునీటి రిజర్వాయర్‌ను మున్సిపల్ సాధారణ నిధులు రూ.1.7 కోట్లతో నిర్మించినట్లు తెలిపారు. తాగునీటిని ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జే శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట స్విమ్మర్లకు పతకాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ కాంపిటేషన్స్‌లో జగ్గయ్యపేట స్విమ్మర్స్ విజయం సాధించారు. మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ నెల 10న గుంటూరులో నిర్వహించిన 8వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్స్ పోటీలలో జగ్గయ్యపేట స్విమ్మర్స్ వివిధ విభాగాల్లో పాల్గొని ఈ పథకాలు సాధించారు. ఈ పోటీలను ఎంపి శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ హరినాథ్ విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ నుండి 11 మహిళలు, 9 మంది పురుషులు మొత్తం 19 మందితో కూడిన జట్టు స్విమ్మర్లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొత్తం పతకాలు 65 సాధించారు. వీటిలో పసిడి పతకాలు 38, రజిత పతకాలు 17, కాంస్య పతకాలు 9 సాధించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగరావు, లక్ష్మి, సందీప్ ఆధ్వర్యంలో టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ సారథ్యం వహించారు. స్విమ్మర్‌లకు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాస్, కృష్ణా స్విమర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డిఎస్‌పి కిషోర్ బాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

డిఎస్‌సిలో ఉపాధ్యాయురాలిగా ఎంపిక

ప్రజాశక్తి-వత్సవాయి : సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించొచ్చని నిరూపించారు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన లగడపాటి శ్రీదేవి. 44 యేళ్ల వస్సులో ఉపాధ్యాయురాలిగా కొలువు సాధించారు. ఇంకో నెల రోజులు దాటితే అర్హత కోల్పోవాల్సి వచ్చేది. మెగా డిఎస్‌సిలో ఉద్యోగం సాధించడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పెనుగంచిప్రోలుకు చెందిన లగడపాటి శ్రీదేవికి రామారావుతో వివాహమైంది. వివాహం తరువాత భర్త ప్రోత్సాహంతో బిఇడి పూర్తి చేశారు. పలుమార్లు డిఎస్‌సిలు రాసిన ఎంపిక కాలేదు. అర్హత వయస్సు దాటిపోతుందన్న ఆందోళనలో ఉండగా కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించింది. అప్పటికే ఆమె వయసు 44 సంవత్సరాలు. మరో నెల రోజులు దాటితే అర్హత వయసు కోల్పోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో సాధించాలనే లక్ష్యంతో డిఎస్‌సి పరీక్షకు సన్నద్ధమయ్యారు. ఆమె కష్టం ఫలించింది. స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ దంపతులు శ్రీదేవిని ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా డిఎస్‌సిలో ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ట్రంప్ విధానాలపై మోడీ మౌనం ప్రమాదకరం

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ



ప్రజాశక్తి-విస్సన్నపేట : ట్రంప్ విధానాలపై మోడీ మౌనం దేశానికే ప్రమాదమని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ తెలిపారు. విస్సన్నపేట స్థానిక సుందరయ్య భవనంలో శనివారం సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డివి కృష్ణ హాజరై మాట్లాడుతూ ట్రంప్ విధానాల వలన రైతులు, విద్యార్థులు, అనేక తరగతులపై తీవ్రమైన ప్రభావం పడుతోందని, దీనివలన దేశానికి ప్రమాదమని తెలిపారు. ట్రంప్ విధానాలపై మోడీ మౌనంగా ఉండటం తప్ప వ్యతిరేకించడంలేదని, ఇది దేశానికే పెను ప్రమాదమని హెచ్చరించారు. ట్రంప్ విధానాల వలన జరిగే నష్టాన్ని ప్రజలకు చెప్పాలని దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మోడీకి దేశ ప్రయోజనాల కంటే పెట్టుబడుదారుల ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, సభ్యులు పులిబల్ల ఏడుకొండలు, వినుకొండ రంగారాని, కరెడ్ల ధనలక్ష్మి, గద్దల రామకృష్ణ కోలేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వైద్య సహాయం కోసం దరఖాస్తు చెసుకున్న భాదిత కుటుంబాలకు ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. శనివారంపశ్చిమ నియోజకవర్గానికి చెందిన బాధితులకు వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు మొత్తం 59 మందికి రూ.25 లక్షల 45 వేల విలువైన చెక్కులను బాధితులకు ఎన్డీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి అందజేశారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 34వ డివిజన్, కేదారేశ్వరపేట, విఎంసి కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఉక్కు కళావేదికలో శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిఎస్‌ఆర్ నిధుల కింద 15 మంది మెరిట్ విద్యార్థులకు లక్ష రూపాయలు విలువ గల 15 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎం శ్రీనివాసరావు, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఏ మురళీకబుష్ణ, బ్రాంచ్ మేనేజర్ ఆర్ మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



జయప్రకాశ్ నారాయణ్‌కు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రైల్వే కార్మిక ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) అందించిన సేవలు మరువరానివని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర రావు అన్నారు. శనివారం జేపీ 123వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర రావు మాట్లాడుతూ.. సంపూర్ణ విప్లవానికి పిలుపునిస్తూ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతత్వ పాలనకు వ్యతిరేకంగా అన్ని ప్రతిపక్ష పార్టీలను ఏకం చేశారని గుర్తు చేశారు. సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు కోసం వెంటనే గజెట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హిండ్ మజ్దూర్ సభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి ఎన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ జయప్రకాశ్ నారాయణ్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా రైల్వే కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెపి లోహియా కమిటీ అధ్యక్షుడు తూమాటి ప్రేమ్ నాథ్, రాష్ట్ర ప్రభుత్వ పీ4 డైరెక్టర్ సి.కుటుంబరావు, ఎస్సీఆర్ఎంయు డివిజనల్ సెక్రటరీ మందపాటి లీల, పాల్గొన్నారు.

లైవ్లీహుడ్ ప్రమోషన్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి మురళీకృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు లైవ్లీహుడ్ ప్రమోషన్ ప్యాకెట్ బ్రోచర్‌ను శనివారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఒక ఫ్యామిలీ ఒక వ్యాపారవేత్త' నినాదంతో 47 రకాల వ్యాపార యూనిట్‌లను ఏర్పాటు చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు నజీము, మైనేని రాధా, మెప్మా ఇన్‌ఛార్జ్ సిఎంఎం వెంకట్, సిఓ ప్రసాద్, ఆర్పీలు పాల్గొన్నారు.



ఖురాన్‌పై ప్రతిభా పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఖురాన్‌తో పటిష్ట సంబంధం ద్వారానే మంచి సమాజ నిర్మాణం సాధ్యమని, ఇందులో భాగంగానే విద్యార్థులకు ఖురాన్‌పై పోటీలు నిర్వహిస్తున్నామని యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ చైర్మన్ మొహమ్మద్ దావుద్ పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 3 నుండి 12 సంవత్సరాల వయస్సుగల బాల బాలికలు చాలా మంది ఖురాన్ కంఠస్థ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ ఏడాది కూడా బాల బాలికల రాష్ట్ర స్థాయిలో ఖురాన్ కంఠస్థ ప్రతిభా పోటీలు నిర్వహించటం జరుగుతందని వెల్లడించారు. మొదటి బహుమతిగా రూ.20 వేలు, రెండవ బహు మతిగా రూ.15 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు ఇవ్వడం జరుగు తుందన్నారు. పోటీలు ఆటోమొబైల్ అసోసి యేషన్ హాల్ ఆటోనగర్‌లో 2026 ఫిబ్రవరి 8న జరుగుతాయని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదానం పథకానికి అనుమంచిపల్లి గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ సుందరవనం రిట్రీట్ వారు ముల్లంగి నర్సిరెడ్డి రూ.1,11,111లు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మండల చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ఆలయ కార్యనిర్వహణాధికారి కె సాంబశివరావు పాల్గొన్నారు.



పర్యావరణహితమే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పర్యావరణహిత ప్లాస్టిక్‌ను పునర్వినియోగించడం ద్వారా వనరుల సంరక్షించబడతాయని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. శనివారం ఎనికేపాడు న్యూ ఆటోనగర్‌లోని హిందుస్థాన్ ఏకో ప్రొడక్ట్స్‌ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్‌ను వాడకుండా వాటి స్థానంలో బయో కంపోస్టబుల్ ఏకో ప్రొడక్ట్స్‌ను తయారు చేయడం శుభ పరిణామమని అన్నారు. భవిష్యత్ తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించేం దుకు కషి చేస్తూ వ్యాపారాన్ని ప్రారంభించిన ఏకో ప్రొడక్ట్స్ లాభాల బాటలో పయనించాలని ఆకాంక్షించారు.

రౌడీషీటర్ శ్రీధర్‌బాబు విశాఖలో హత్య

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీస్టేషన్ పరిధిలోని బుడమేరు మధ్య కట్ట నివాసి అయిన రౌడీషీటర్ శ్రీధర్ బాబును వైజాగ్‌లో మరో రౌడీషీటర్ చంపేశాడు. ఓ కేసు విషయంపై యలమంచిలి కోర్టుకు హాజరయిన శ్రీధర్‌బాబు, యలమంచిలికి చెందిన గౌరీశంకర్ విచారణ అనంతరం ఎంవిపిలోని ఓ ఇంటికి వెళ్లారు. మద్యం తాగుతున్న సందర్భంలో వీరిద్దరి మధ్య ఘర్షణ జరగ్గా.. శ్రీధర్‌బాబును చంపేశాడు. అనంతరం మృతదేహాన్ని పోలవరం కాలువలో పడేశాడు. ఎంవిపి పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిసింది. అయితే మృతి చెందిన రౌడీషీటర్ శ్రీధర్‌బాబు బుడమేరు మధ్యకట్టలో నివాసముంటూ, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తుంటాడని అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు తెలిపారు. రెండేళ్ల క్రితం విశాఖకు చెందిన ఐడి పార్టీకి చెందిన ఓ కానిస్టేబుల్‌ను హత్యాయత్నం కేసును పోలీసులు ఓపెన్ చేసినట్లు తెలిసింది. ఇదే కేసులో గౌరీశంకర్‌పై కూడా కేసు నమోదైనట్లు సమాచారం. అయితే శ్రీధర్‌బాబు వ్యవహారాలన్నీ విచారించాలని గత ఏప్రిల్‌లో శ్రీధర్‌బాబుపై నమోదైన ఛార్జ్‌షీట్ విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పోలీస్టేషన్‌కు బదిలీ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం కేసు వాయిదా కోసం వెళ్లిన శ్రీధర్‌బాబు హత్యకు గురైనట్లు విజయవాడ పోలీసులు వివరిస్తున్నారు.

ఎస్‌యుడి లైఫ్ నిఫ్టి ఆల్ఫా ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్టార్ యూనియన్ డాయి ఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యుడి లైఫ్) సంస్థ 'ఎస్‌యుడి లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్' అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎస్‌యుడి లైఫ్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఆఫీసర్ ప్రశాంత్ శర్మ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్‌ను అనుసరిస్తుందని, ఇది స్థిరమైన మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్‌గా నిలుస్తుందని చెప్పారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్‌ఎఫ్‌ఓ) అక్టోబర్ 6 నుండి 24వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు.



బందరులో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : బందరులో కోనేరు సెంటర్ నుండి నలువైపులా రహదారులు తీవ్ర రద్దీతో బందరు ప్రజల ట్రాఫిక్ కష్టాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రధానంగా షాపింగ్ కాంప్లెక్సు ఎక్కువగా ఉన్న మచిలీపట్నం బస్టాండ్ కోనేరు సెంటర్ మధ్య ప్రాంతంలో ప్రయాణం తీవ్ర అసహనానికి గురి చేస్తుందని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. మచిలీపట్నంలో నాలుగు రోడ్ల కూడలి ప్రాంతాలు ఎక్కువగా ఉన్న పరాశపేట దిమ్మల సెంటర్, నాయుడు బడ్డీ సెంటర్, రామానాయుడుపేట సెంటర్, బుట్టాయి పేట సెంటర్, పోర్ట్ రోడ్డు సెంటర్, జవ్వారు పేట సెంటర్, ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్ సెంటర్, ఫతుల్లాబాద్ వంతెన సెంటర్, చింతకుంటపాలెం పట్టీల కొట్టు సెంటర్, చింత చెట్టు సెంటర్, నాగపోతరావు సెంటర్, చల రాస్తా సెంటర్, వల్లూరు రాజా వారి సెంటర్, నవకల సెంటర్, రైతు బజార్ సెంటర్, జిల్లా కోర్టు సాయిబాబా గుడి సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్, తదితర కూడలి ప్రదేశాలలో విజయవాడ నగరం మాదిరిగా సిగ్నల్ లైట్లు వ్యవస్థతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అత్యధికంగా జంక్షన్ కూడలి ప్రదేశాలు ఉన్న నగరంగా పేరొందిన మచిలీపట్నంలో రహదారులపై ప్రజలు, వాహనాలతో పాటు పశువులు కూడా పోటీపడుతూ సంచారం చేస్తూ ఉంటాయి. వాహనదారులు ఆదరాబాదరగా దూరేసి వెళ్లడంతో ప్రమాదాలకు కారణం అవుతున్నారు. పోర్ట్ రోడ్ లో పశువులు చక్కగా రోడ్లపైనే పడుకుని పేడ వేయడంతో ద్విచక్ర వాహనాల టైర్లు జారీ ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కష్ణా జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వీ విద్యాసాగర్ నాయుడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంపై కూడా దష్టి పెట్టి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.



నిధులు విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరుతున్న రామకృష్ణ

బుద్ధప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : నిర్మాణంలో ఆగిపోయి అసంపూర్తిగా ఉన్న శయన బుద్ధప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ జిల్లా కలెక్టర్ బాలాజీని కోరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీలో లాంఛనంగా ప్రారంభిస్తున్న ప్రధానమంత్రి ధనధాన్య కషి యోజన కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా ఘంటసాల మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన లైవ్ ప్రోగ్రాం లో జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ పాల్గొనీ, రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కలెక్టర్ బాలాజీని కలసిన రామకృష్ణ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. గతంలో శయన బుద్ధప్రాజెక్టును కలెక్టర్ సందర్శించి నిధుల మంజూరుకు కషి చేస్తానని హామీని రామకష్ణ గుర్తు చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ద్వారా ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రస్తుతం పనులు కొనసాగేలా తమ పరిధిలో నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ నిధుల కొరత ఉందని, తప్పనిసరిగా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చోరగుడిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని చోరగుడి గ్రామంలో సిలికాన్ ఆంధ్ర సంజీవని హాస్పటల్ కూచిపూడి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చోరగుడి గ్రామాభివద్ధికి కట్టుబడి ఉన్నామని, గ్రామంలో కరెంటు, తాగునీరు పారిశుధ్య పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తోందని అన్నారు. ఎంఎల్‌ఎ వర్ల కుమార్ రాజా కూడా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారని కొనియాడారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రజలకు రక్త పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. ఈ శిబిరంలో సుమారు రెండొందల మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సంజీవిని హాస్పిటల్ సిబ్బంది లిల్లీపాల్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్, దాతలు దండమూడి సుభాష్ చంద్రబోస్, సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందిమల్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కనపర్తి బెదిరింపులకు బెదరం : బడే గౌతం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏబీఎన్ టివి చర్చా గోష్టిలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కనపర్తి శ్రీనివాసరావు వైసీపీ నాయకులను బెదిరింపు ధరణిలో మాట్లాడటంతో పాటు అసత్య ఆరోపణలకు బెదిరేది లేదని నియోజకవర్గ యువ నాయకులు బడే గౌతం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీనివా సరావు ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు తనను గుర్తించి ఏదో ఒక నామినేటెడ్ పదవి ఇవ్వకపోతారా అనే ఆశతో పార్టీ దృష్టిలో పడాలనే తాపత్రయంతో వైసీపీ నాయకుల డిఎన్ఏలోనే నేరాలు, అవినీతి, అరాచకాలు ఉన్నాయంటూ వైయస్ రాజశేఖర్ రెడ్డిపై సైతం నోరు పారేసుకుంటున్నారన్నారు. పోలీస్ అధికారుల సమక్షం లోనే కనపర్తి వాడిన బూతుల పంచాంగాన్ని అవనిగడ్డ నియోజకవర్గం మొత్తం చూసిందని, బూతుల ప్రపంచా నికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న కనపర్తికి వైసీపీ నాయకుల నైతికతపై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ నాయ కులు జరిపిస్తున్న ఇలాంటి చౌకబారు చర్చలను ఎవరు పట్టించుకోవాల్సిన అవసరం లేదని గౌతమ్ తెలిపారు.



బడే గౌతమ్

'విద్యాలయ' డైరెక్టర్ విజయభాస్కర్‌కు అవార్డు

ప్రజాశక్తి - గుడివాడ : ఇంటర్నేషనల్ టీచర్స్ డే సందర్భంగా గుంటూరులోని ఎన్జీఓ కళ్యాణమండపంలో ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (డెమోక్రటిక్) ఆధ్వర్యంలో శనివారం జరిగిన గురుదేవోభవ పురస్కార్ అవార్డు ప్రధానం కార్యక్రమంలో గుడివాడ విద్యాలయ స్కూల్ డైరెక్టర్ బొప్పన వేంకట విజయ భాస్కర్‌ని ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిపిఎస్ఎ (డెమోక్రమటిక్) స్టేట్ ప్రెసిడెంట్ గొల్లపూడి మోహన రావు, స్టేట్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ఎపిపిఎస్ఎ (డెమోక్రమటిక్) కష్ణ డిస్ట్రిక్ట్ మెంబర్స్ కొమ్మినేని సాంబశివరావు, పుట్టి రామ చంద్ర శేఖర్, సజ్జఅనిల్ కుమార్, మాజీ ఎఎస్.రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



విజయభాస్కర్‌కు అవార్డును అందజేసి సత్కరిస్తున్న దృశ్యం



మహిళల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలోని ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాల జీలో మహిళా సాధికారత, ఫిర్యాదు సెల్ ఆధ్వర్యంలో 'ఆరోగ్యం, పరిశుభ్రత, పోషణ' అనే అంశంపై శనివారం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రసూతి, స్త్రీ రోగ నిపుణురాలు డా. సునంద (రెయిన్‌బో హాస్పిటల్స్) ప్రత్యేక అతిథిగా పాల్గొని, మహిళల ఆరోగ్యం, మాసిక స్వచ్ఛత, సమతుల్య పోషకా హారం పై వివరించారు. విద్యార్థులు లేవనెత్తి న పలు ప్రశ్నలకు సమాధానాలతో వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రిన్సిపాల్ డా. జి.వి.కె.ఎస్.వి ప్రసాద్ డా. ఆర్. భార్గవి తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులర్ నిలుపుదలపై విఒఎల హర్షం

ప్రజాశక్తి-మోపిదేవి : మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ అమలను నిలుపుదలచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మోపిదేవి మండల వివోఏలు హర్షం వ్యక్తం చేశారు సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘాల పుస్తకాలు నిర్వహణ, గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సంఘ సహాయకులు విషయంలో గత ప్రభుత్వం గురించిన మూడు ఏళ్ల కాలపరిమితి నిలుపుదల చేయడం పట్లప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ధనశ్రీ, మండల కార్యదర్శి ఉప్పాల ధనలక్ష్మి, గుర్రం వెంకటేశ్వ రమ్మ, కే నాగలక్ష్మి, కొండేటి రత్నమారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పిజి విద్యార్థులు

ప్రజాశక్తి - గుడివాడ : ఆయుష్ శాఖకు చెందిన పీజీ విద్యార్థులు హౌస్ సర్జన్లుకు ఉపకారవేతనాలు పెంచినందుకు మంత్రి సత్య కుమార్‌ను ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవి ద్యాలయ ప్రాంగణంలో గుడివాడ పీజీ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. గుడివాడలో నూతనంగా నిర్మాణం చేస్తున్న గురు రాజు హెూమియోపతి కళాశాల 70 పడకల భవనంను ప్రారంబి ంచాలని విద్యార్థులు మంత్రిని కోరారు. త్వరలో గుడివాడను వచ్చి పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.

సిఐటియు మహాసభ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : ఉద్యోగుల కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం పోరాటాలు నిర్వహిస్తుందని, సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్ కరపత్రం పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ మోపిదేవి మండల వివోఏల సమావేశం నిర్వహించి మహాసభలను జయప్రదం చేయాలని మొట్టమొదటిసారిగా మన ఆంధ్రప్రదేశ్లో సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబరు 31వ తేదీన ఉంచి జనవరి నాలుగో తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతాయని, ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 200 మంది కార్మిక ప్రతినిధులు పరిశీలకులతో పలు దేశాల నుండి సౌహార్ద ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. గత మహాసభ నుండి నేటి వరకు నిర్వహించిన ఆందోళన పోరాటాలను సమీక్షించి ఉద్యోగ కార్మికుల ప్రజల ప్రయోజనాలు హక్కుల కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. జనవరి నాలుగో తేదీన వేలాది మంది ఉద్యోగులు కార్మికులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు.



రేపు మహిళలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ఈనెల 13వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్లో అర్జీలు తీసుకుని వచ్చే మహిళల కోసం ప్రత్యేకంగా రొమ్ము క్యాన్సరు, మామోగ్రామ్ స్క్రీనింగ్ కోసం పరీక్షలు నిర్వహించే వాహనం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుండి ఇద్దరు ప్రత్యేక మహిళా వైద్యులు, రేడియోలజిస్టు ఉచితంగా రొమ్ము క్యాన్సర్ అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు పరీక్షల అనంతరం స్క్రీనింగ్ నివేదికలు గోప్యంగా ఉంచుతామన్నారు. మహిళలు, కలెక్టరేట్లో ఉన్న మహిళా ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

వైద్యం కోసం వచ్చి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -వత్సవాయి : వైద్యం కోసం వచ్చి ప్రమాదవశాత్తు రోడ్డు మీద పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. భీమవరం గ్రామానికి చెందిన సుగంధపు వెంకటేశ్వర్లు(70) అనారోగ్యంతో బాధపడుతుండడంతో భార్యతో కలిసి నక్కపేట గ్రామంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెండు రోజుల క్రితం వచ్చారు వెంకటేశ్వర్లు ఎవరికీ చెప్పకుండా ఆస్పత్రి నుండి బయటకు వెళ్లి తిరిగా రాలేదు. దళితవాడ సమీపంలోని సిసి రోడ్డుపై పడి అరటి పాదుల్లోకి దొర్లి మృతి చెందారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరుకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బైక్ దగ్ధం
- ఇరువురికి గాయాలు



ప్రజాశక్తి - తిరువూరు : రెండు ఢీకొనడంతో ఓ బైక్ దగ్ధమై ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి తిరువూరు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన నర్సింహారావు తన కూమార్తెకు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని బైక్‌పై రాత్రి 7 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తున్నారు. లక్ష్మీపురం శివారు అర్ఆర్ఆర్ గ్రాండ్ వద్ద జాతీయ రహదారిపై ఆంజనేయపురం గ్రామానికి చెందిన కందుల కళ్యాణ్ వెనుక నుండి గ్లామర్ బైక్‌పై వచ్చి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో నర్సింహరావుకు చెందిన బైక్ పూర్తి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో నర్సిసింహారావు, కళ్యాణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇరువురిని చికిత్స నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోకులం షెడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



ప్రజాశక్తి-తిరువూరు : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోకులం షెడ్ల నిర్మాణ పనులను కాకర్ల, లక్ష్మీపురం గ్రామాల్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ పొలంలో లేదా ఇంటి ఆవరణలో పశువుల షెడ్లను నిర్మించుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. మండలంలో 60 షెడ్ల నిర్మాణానికి అనుమతి లభించిందని, ఒక్కొక్క రైతుకు రూ.2 లక్షల మేర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ అభి లాష్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎంబిఎం' స్కూల్ విద్యార్థినులకు బహుమతులు



ప్రజాశక్తి-మైలవరం : ఈ నెల 10న విజయవాడలో జరిగిన జిల్లా స్థాయి డిబేట్, వ్యాసరచన, పెయింటింగ్‌లో మైలవరం ఎంబిఎం జడ్‌పి జిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిబేట్లో ఎస్.కె గుల్షన్ ఆరా ప్రథమ స్థానం, వ్యాస రచనలో పి వర్షిని ద్వితీయ స్థానం, పెయింటింగ్‌లో ఎస్.కె నసీం ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థినులను మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల అధ్యాపకులు, ఎస్ఎంసి ఛైర్మన్ మైక్ బాబురావు అభినందించారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలని ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్129 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్129 రీజనల్ కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యలపై అక్టోబర్ 15 నుండి జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగుల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అక్టోబర్‌లో జరిగే సమ్మెలో విద్యుత్ కాంటాక్ట్, నాన్ రెగ్యులర్ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పీస్ రేటు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు వర్కర్లకు రూ.10 లక్షలు గ్రాడ్యూటీ, కోటి రూపాయల ఇన్సూరెన్స్, పాత పిఆర్‌సి ఏరియర్స్ ఇవ్వాలని కోరుతూ అక్టోబర్ 15 నుండి విద్యుత్ సంస్థల్లో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు పచ్చిగొళ్ళ సుబ్బారావు, వి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



హెచ్ఎం భరత్‌కు సన్మానం

ప్రజాశక్తి -జి.కొండూరు : మండలంలోని చెరువు మాధవరంలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎం భరత్ ఇటీవల బదిలీపై ఇదే మండలంలోని గంగినేని పాలెం వెళ్లారు. ఈ సందర్భంగా చెరువు మాధవరంలో పని చేసిన తోటి ఉపాధ్యాయులు భర్‌త్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్ కుమారి మాట్లాడుతూ భరత్ మాస్టారు చెరువు మాధవరం యుపి పాఠశాల అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని కొనియాడారు.

కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు



ప్రజాశక్తి-మైలవరం : కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని సివిల్ సప్లై డిఎం, సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహ స్పెషల్ అధికారి టి సతీష్ అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్స్‌లో సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వారానికి ఒక్కసారైనా మంచినీటి పరీక్షలు చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : గుంటూరులోని ఎన్జీవో కల్యాణ మండపంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్ నుంచి కోటేరుకోటిరెడ్డి, బూరుగగూడెం శాంతినికేతన్ యుపి స్కూల్ నుంచి ఉయ్యూరు రాధాకృష్ణరెడ్డిలను శనివారం ఘనంగా సన్మానించారు. వారికి మైలవరం టీమ్ సభ్యులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

టీచర్లను బోధనేతర విధుల నుంచి తొలగించాలి



ప్రజాశక్తి-జి.కొండూరు : ఉపాధ్యాయులకు బోధనేతర విధుల నుంచి తప్పించాలని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవరాజు తెలిపారు. పిఆర్‌టియు మండల శాఖ సమావేశం శనివారం జి కొండూరులోని బిసి కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. యూనియన్ నాయకులు నెమలిపురి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సోలా రాఘవరాజు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తొలగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ఉపాధ్యాయులకు కేవలం బోధన పనులు మాత్రమే ఉండాలని తెలిపారు. అనంతరం జి కొండూరు మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పిఆర్‌టియు జి కొండూరు అధ్యక్షునిగా నెమలిపురి శ్రీనివాసరావు, మండల కార్యదర్శిగా మెండు రాజ్యలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్‌టియు
నూతన కార్యవర్గం ఎన్నిక


ఆనంద్ కుమార్


నరేష్


పురుషోత్తమరావు

ప్రజాశక్తి-వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో ఎస్‌టియు మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఎస్‌టియు మండల అధ్యక్షులుగా కె ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సామల నరేష్, ఆర్థిక కార్యదర్శిగా వై పురుషోత్తమరావులను ఎన్నుకున్నారు. సందర్భంగా ఎస్‌టియు అధ్యక్షులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ కోటేశ్వరరావు, ప్రసాదరావు, ఎం శ్రీహరి, రవి తదితరులు పాల్గొన్నారు.

యువతికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో



ప్రజాశక్తి-వత్సవాయి : ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకోలేదని ఓ యువతి రాస్తారోకో చేసిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన నూతక్కి సందీప్ ప్రేమించాడు. పెళ్లి విషయమై గతేడాది గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. ఇద్దరూ మైనర్లు కావడంతో సంవత్సరం తరువాత మాట్లాడదామని చెప్పి పంపించేశారు. సంవత్సరం తర్వాత యువతిని పెళ్లి చేసుకోడానికి సందీప్ నిరాకరించడంతో బాధిత యువతి వత్సవాయి పోలీసులను ఆశ్రయించింది. అక్కడా న్యాయం జరగకపోవడంతో తల్లిదండ్రులతో కలిసి బాధిత యువతి శుక్రవారం సాయంత్రం మక్కపేట సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. మూడు గంటలకుపైగా ట్రాఫిక్ స్తంభించింది. ట్రైనింగ్ ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధిత యువతితో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రాస్తారోకో విరమించారు. గ్రామ ప్రజలు సైతం న్యాయం చేస్తానని ముందుకొచ్చారు. అయితే, సందీప్ మాత్రం అమ్మాయిని ప్రేమించలేదని, వత్సవాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఇరువురి మధ్య గ్రామ పెద్దలు చర్చలు జరుపుతున్నారు.

బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-వత్సవాయి : అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు జరిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎమ్మెస్ కే అర్జున్ హెచ్చరించారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ సరైన భద్రత ప్రమాణాలు పాటించకుండా గ్రామాల్లో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచా విక్రేతలు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని సూచించారు.

సీతారామరావుకు నివాళి



ప్రజాశక్తి-జి కొండూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి నాటి ప్రభుత్వ తూటాలకు బలైన ఎన్‌టిఆర్ జిల్లా జి కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన అనమర్లపూడి సీతారామరావు వర్ధంతిని శనివారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కోడూరులోని గ్రంథాలయం వద్ద ఆయన విగ్రహానికి సిపిఎం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జి కొండూరు మాజీ మండల కార్యదర్శి పంది సాంబశివరావు, కోడూరు గ్రామ కార్యదర్శి నీలం శోభనాచలం, జి కొండూరు గ్రామ కార్యదర్శి సుంకర ప్రసాద్, పార్టీ సభ్యులు శ్రీమన్నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. మండలంలోని గండ్రాయి గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొరారు సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం "వాహన మిత్ర ఆటో ర్యాలీ"లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలోని 10 మందికి సిఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అన్నక్యాంటీన్లో అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : యోగ గురువులు ,సామాజిక వేత్త గుడివాడ మున్సిపల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్ సతీమణి కంచర్ల శివ లీల అకాల మరణం అనంతరం శనివారం పెద్దకర్మ సందర్భంగా మున్సిపల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గఫార్, కొత్త సుబ్బారావు, గజవల్లి బాలకష్ణ, ఆర్ఎస్వివిఎస్ గుప్తా, వేముల కుటుంబరావు పాల్గొన్నారు.

నేడు డిఎస్సి విజేతలకు అభినందన సభ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీలో 2025 ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన 275 మంది డీఎస్సీ విజేతలకు ఆదివారం అవనిగడ్డలో అభినందన సభ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన అవనిగడ్డలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ మెగా డీఎస్సీ ద్వారా కృష్ణాజిల్లాలో 1208 మంది ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధిస్తే, వారిలో 275 మంది అవనిగడ్డ నియోజకవర్గం వారే కావడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి 'వర్ల' కృషి

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు నియోజక వర్గ శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పామర్రు వచ్చి నేటికి నాలుగు సంవత్సరాలు ముగిసిందని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2021వ సంవత్సరం అక్టోబర్ 9 వర్ల కుమార్ రాజా పామర్రు నియోజకవర్గంలో తొలిసారి అడుగుపెట్టారని అన్నారు. నాటినుండి నేటి వరకు నిరంతరం ప్రజలతో ఉండి ప్రజలతో మమేకమై కూటమి అభ్యర్థిగా 30 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచి నేడు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని అన్నారు. ఒక్క సంవత్సరములోనే పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమం,నీటిపారుదల,ఆర్ అండ్ బి,గహ నిర్మాణ, విద్యుత్, వ్యవసాయ,దేవాదాయ, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి తదితర శాఖల ద్వారా నియోజకవర్గంలో గ్రామాల అభివద్ధికి166.54 కోట్ల రూపాయల నిధులను సమీకరించారని తెలిపారు. పల్లెబాట-పల్లెనిద్ర-ప్రగతి పదం-ప్రజా వేదిక వంటి వినూత్న కార్యక్రమాలతో ని త్యం నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్, పామర్రు పట్టణ కార్యదర్శి మంతెన రామాంజనేయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బెల్టుషాపులను నియంత్రించాలి : ఐద్వా



ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గ్రామాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గన్నవరం మండల 16వ మహాసభ డిమాండ్ చేసింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 16వ మహాసభ శనివారం చింతపల్లి పాపారావు భవనంలో సంఘ అధ్యక్షులు కామ్రేడ్ కైలే స్వరూప అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరై ఉన్న జిల్లా ఉపాధ్యక్షురాలు ముళ్ళపూడి కీర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకొచ్చి 16 మాసాలు గడుస్తున్న సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఇచ్చిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తామన్న హామీని నేటికీ అమలు చేయలేదని, దానిని తక్షణమే అమలు చేయాషలని డిమాండ్ చేశారు అలాగే రాష్ట్రంలో మహిళలపైన పసిబిడ్డలపైన అత్యాచారాలు నిత్య కత్యంగా మారాయని, వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకం విపరీతంగా కొనసాగుతుందని దానిని అరికట్టాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభ సూచకంగా తొలుత మహిళా సంఘం పతాకాన్ని సంఘ నాయకులు మల్లేశ్వరి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, కళ్ళం రాంబాబు, సూరగాని సాంబశివరావు లు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. మండల నూతన అద్యక్ష, కార్యదర్శులు గా సి.హెచ్.వి. లక్ష్మి, స్వరూప మరో 7గురు సభ్యులతో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మాజీ జిల్లా అధ్యక్షురాలు మల్లంపల్లి జయమ్మ, బుధవారం సర్పంచ్ బడుగు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి



ప్రజాశక్తి, విజయవాడ : స్వర రంజని అసోసియేషన్ (గుంటూరు) వారి స్వర రంజని ఆరంగేట్ర కార్యక్రమం శనివారం సాయంత్రం గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో తెలుగు, హిందీ మధుర గీతాల సంగీత విభావరి అలరించింది. గాయనీ గాయకులు హేమ మాలిని, మునిపల్లి రమణి, అన్నపూర్ణ, రజని, అంజు స్వామి, సుభాషిణి, షేక్ ఇస్మా యిల్, కే బాబూరావు, అబ్దుల్ ఖాదర్, పి.రమణి, రామ్ శేషు, రాజ్ కిషోర్, రమేష్, కోటేశ్వరరావు, మోహిని వివిధ పాటలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రేక్షకులు పలు పాటలకు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.

డాక్టర్ కోట్నీస్ జయంతి



విజయవాడ : డాక్టర్ కోట్నీస్ 115వ జయంతి కార్యక్రమం నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన జరిగింది. ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎస్.సుధాకర్, ఎంబివికె బాధ్యులు పి.మురళీకృష్ణ, బి.ఆర్.తులసీరావు తదితరులు డాక్టర్ కోట్నీస్ విశేషాలను వివరించారు. ఎంబివికె బాధ్యులు క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సోలాపూర్‌కు చెందిన డాక్టర్ ద్వారకారామ్ కోట్నీస్ చైనాలో జపాన్ సైన్యం చేతిలో గాయపడిన వారికి భారత్ తరపున వెళ్లి అవిశ్రాంతంగా సేవలందించి అందరి మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఆయన వైద్య సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు.

13 నుండి సిపిఆర్‌పై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సిపిఆర్‌పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ నెల 13 నుంచి 17 వరకు అన్ని వైద్య కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిం చాలని సిపిఆర్ మాన్ ఆఫ్ ఇండియా ఐఆర్సిఎఫ్ ఇండియన్ రీస్ససిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్సి చక్రారావు పిలుపునిచ్చారు. ఎన్ఎంసి డైరెక్టర్ డాక్టర్ రాజీవ్ శర్మ అన్ని రాష్ట్రాల్లో సిపిఆర్‌పై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఐఎస్ఎ ఇచ్చినట్లు రాష్ట్ర అకడమిక్ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ తెలిపారు.

మండలి వెంకటకృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కీర్తిశేషులు మండల వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా అవనిగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అర్పించారు. శనివారం అవనిగడ్డ సెంటర్లోని వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద న్యాయవాదులు మట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.న్యాయవాదులు రాయపూడి వేణుగోపాల్, బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, కొడాలి మురళి, వడ్డీ రవీంద్ర, మాదివాడ వెంకటకష్ణారావు, రామిశెట్టి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

పిహెచ్‌సి డాక్టర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ప్రజారోగ్య వేదిక డిమాండ్
- నిరసన దీక్షలకు మద్దతు



మాట్లాడుతున్న జి.విజయ్ ప్రకాష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పిహెచ్‌సి వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజారోగ్య వేదిక నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్‌లో పిహెచ్‌సి వైద్యులు చేపట్టిన నిరసన దీక్షలను ప్రజా ఆరోగ్య వేదిక నేతలు శనివారం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ప్రజారోగ్య వేదిక ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ పిహెచ్‌సి వైద్యుల సమస్యలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సరికాదన్నారు. ప్రభుత్వ హామీల ప్రకారం జీవో నెంబర్ 99 ను వెంటనే రద్దుచేయాలని, ఇన్‌సర్వీస్ వైద్యులకు క్లినికల్ పోస్టులలో 30 శాతం, నాన్ క్లినికల్ పోస్టులలో 50 శాతం ఇన్ సర్వీస్ కేటగిరీలో సీట్లు కేటాయించాలని, ట్రైబల్ పిహెచ్‌సిల్లో పనిచేస్తున్న డాక్టర్లకు ట్రైబల్ అలవెన్స్ చెల్లించాలని, టైమ్‌బౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు చెల్లించాలని, 104 సేవల బకాయిలు చెల్లించాలని, వైద్య ఆరోగ్య రంగంలోని సేవలన్నీ ప్రభుత్వమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక జిల్లా నాయకులు పిబిఎస్ రామావతారం, లీలా, భాను ప్రసాద్ తదితరులు పాల్గొని పిహెచ్‌సి వైద్యుల నిరసన దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ రవీంద్ర నాయక్, డాక్టర్ కిషోర్, డాక్టర్ వినోద్, డాక్టర్ జ్ఞానేష్, డాక్టర్ మౌనిక, వైద్య, ఆరోగ్య రంగానికి చెందిన వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి-పామర్రు : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్థానిక ఏఎన్ఎం స్కూల్ లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న జి. దినీషా ప్రియా మరియు ఎల్. లోకేష్ కృష్ణలను అభినందిస్తూ పామర్రు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు బొమ్మ రెడ్డి కృష్ణారెడ్డి ఆరు వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు,రైతు నాయకులు ఆరుమళ్ళ జనార్దన్ రావు, పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మ రెడ్డి నారాయణరెడ్డి, పాలకేంద్రం సిబ్బంది ఆరేపల్లి శ్రీహరి,సూపర్వైజర్ రమేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. పూర్ణచంద్రరెడ్డి అధ్యాపక సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

రైతు సంక్షేమమే ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పామర్రు : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానికి అనుగుణంగా స్థానిక రైతు అనుబంధ సంస్థలు పనిచేయాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. పామర్రు మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ జొన్న శోభన్ బాబు అధ్యక్షతన నిర్వహించిన తొలి సర్వసభ్య సమావేశంలో ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ యార్డ్ నిధులతో రైతులకు ఉపయోగపడే విధంగా డొంక రోడ్ల, గోదాముల నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించి సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి శివరామకష్ణ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటిలను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను ఎన్నికల హామీ మేరకు రెగ్యులర్ చేయాలని ఆర్ట్, క్రాఫ్ట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనియన్ నాయకత్వం డిమాండ్ చేసింది. శనివారం మచిలీపట్నంలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.ఎన్ దేవేంద్రరావు మాట్లా డుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి , విద్యాశాఖ మంత్రి పాటు ఉన్నతాధి కారులందరినీ అనేకసార్లు కలిసి విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ సమావేశంలో కష్ణా జిల్లా పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ జిల్లా అధ్యక్షురాలు జి.వనజ, వైస్ ప్రెసిడెంట్లు ఎల్ సుజాత, వెంకట్, సలహాదారు శేషు బాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పౌరాణిక ప్రదర్శనలు



ప్రజాశక్తి - విజయవాడ : ప్రముఖ నాటక కళాకారులు మన్నెం మోహనరావు అష్టమ వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి స్థానిక కౌతా పూర్ణానంద కళావేదికపై మన్నెం మోహనరావు కళాపీఠం ఆధ్వర్యంలో మూడు పౌరాణిక నాటక ప్రదర్శనలు జరిగాయి. "లాజరు - ధనవంతుడు" నాటకంలో లాజరుగా ముల్లంగి గాబ్రియేల్, ప్రవక్తగా ఇట్టా విఠల్ పాత్రోచితంగా నటించి మెప్పించారు. "దేవ నర్తకి" నాటకంలో భవానిగా చిట్యాల సతీష్ పాల్ పద్యాలు, పాటలు, ప్రత్యేకించి వినూత్న నత్యాలతో ఆహూతుల్ని అలరించారు. దేవనర్తకిగా గంటా హిమబిందు మెప్పించారు. "సత్యహరిశ్చంద్ర" నాటకంలో హరిశ్చంద్ర పాత్రలో కాలేకూరి వెంకటప్పయ్య, ఎం. భిక్షాలు, నక్షత్రకుడు పాత్రలో నాగెళ్ల పరదేశి, గద్దల వెంకట్రావు, చంద్రమతి పాత్రలో ఎం.రమణి (కార్యక్రమ ప్రధాన నిర్వాహకురాలు), నాగలక్ష్మి, లోహితుడుగా చిన్నారి ఎం.ప్రణతి పాత్రల పరిధిలో ప్రేక్షకులను మెప్పించారు. బొత్స సూర్యనారాయణ అండ్ పార్టీ సంగీతం నాటక ప్రదర్శనలకు హైలైట్‌గా నిలిచింది.

ఉచిత కంటి వైద్య శిబిరంలో 500 మందికి పరీక్షలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో జాతీయ సేవా సమితి వారు వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో రెండు రోజుల ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కంటి చూపు ఆవశ్యకతను, దాని పరిరక్షణా విధానాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పిఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ 10, 11 తేదీల్లో నిర్వహించిన కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని 500కు పైగా విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు వినియోగించుకున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గోపాలకష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల సెక్రటరీ, ప్రిన్సిపల్స్, జాతీయ సేవా సమితి వారిని అభినందించారు.





ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ సమావేశం నగరంలోని శ్రీపాద హోటల్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.శ్యామ్ కుమార్, జనరల్ సెక్రటరీగా జె.రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం.హనుమంతరావు, జాయింట్ సెక్రటరీగా కె.శ్రీధర్, కోశాధికారిగా బి.శ్రీరామ్, మహిళా సెక్రటరీగా కె.ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా దుసిరామారావు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి అతిధులుగా వంటేరు శ్రీనివాసులరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యులు రామకృష్ణ పాల్గొని ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని, ఇంటర్మీడియట్ విద్య బలోపేతం చేయాలని కోరారు.

నివేశ్ బస్ యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రెండవ పురాతన ఆస్తి నిర్వహణ సంస్థ అయిన కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ నివేశ్ బస్ యాత్రను ప్రారంభించి నట్లు సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజనీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు నెల రోజులపాటు నిర్వహించనున్న పెట్టుబడిదారుల విద్యా కార్యక్రమం నివేశ్ బస్ యాత్రను నిర్వహిస్తోందన్నారు. దానిలో భాగంగా ఈ బస్సు విజయవాడలో తన ప్రయాణాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇది కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం మీదగా ప్రయాణించి, ప్రతి నగరంలోని స్థానిక నివాసితులకు పెట్టుబడిదారులకు అవగాహన కల్పిస్తుందని వెల్లడించారు.



బోధనేతర పనులు బహిష్కరణ

పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు అదనపు పనుల బరువుతో సతమతమవుతున్నారు. విద్యార్థి పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుంచి బోధనపై దృష్టి సారించాల్సిన వీరంతా యాప్‌లతోనూ, బోధనేతర పనులతో బిజిబిజీగా గడుపుతున్నారు. వారితో చేయిస్తున్న అనేక ఇతర పనులతో నలిగిపోతున్నారు. మధ్యాహ్న భోజనం నుంచి మరుగుదొడ్ల పరిశుభ్రత వరకు 16 రకాల యాప్‌లు టీచర్లే చూసుకోవాల్సి వస్తోంది. యాప్‌ల్లో అప్‌లోడ్ చేయడమే పనిగా మారిపోయింది. యాప్‌ల భారం తగ్గించాలని విన్నవించినా ప్రభుత్వం స్పందించకపోవడం ఉపాధ్యాయులకు ఆగ్రహం కలిగించింది. టీచర్ స్టూడెంట్ అటెండెన్స్, మిడ్‌డే మీల్స్ మినహా ఇతర యాప్‌ల అప్‌లోడ్‌ను, బోధనేతర పనులను బహిష్కరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఎఫ్‌ఎపిటిఒ) పిలుపునివ్వడం మరోసారి చర్చనీయాంశమైంది.

కృష్ణా జిల్లాలో 1798 విద్యా సంస్థలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో యోగా డే, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహణ కార్యక్రమాలకు 20 రోజులకుపైగా బోధనకు ఆటంకం ఏర్పడింది. స్టూడెంట్, టీచర్ అటెండెన్స్, మిడ్ డే మీల్స్, బాత్‌రూమ్‌ల పరిశుభ్రత, ఎస్సెస్‌మెంట్ బుక్‌లెట్, పిల్లల మార్కులు, పరీక్ష పత్రాల ఒఎంఆర్ షీట్ యాప్‌లో నమోదు చేయాలి. ఇలా 16 రకాల పనులను ఉపాధ్యాయులు యాప్‌ల్లో అప్‌లోడ్



చేయాల్సి వస్తోంది. యాప్‌లు, బోధనేతర కార్యక్రమాలు పెరగడం ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగించడం మాట అటుంచితే.. దీని వల్ల విద్యార్థులకే ఎక్కువ నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు నాణ్యమైన బోధన చేయడం, ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని అంచనా వేయడం తల్లిదండ్రులతో పిల్లల గురించి చర్చించడం వారు మరింత రాణించేందుకు ఏం చేయాలన్న ప్రణాళికలపై ఆలోచించే సమయం లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. ఈ యాప్‌లతో ఉపాధ్యాయుల సమయం వృథా కావడం, విద్యార్థులపై దృష్టిసారించకపోవడం వంటి కారణాలతో తల్లిదండ్రులు విద్యా నాణ్యతపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నానాటికి తీసికట్టుగా మారుతోంది. ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకపోగా ఉపాధ్యాయుల బోధనకు ఆటంకంగా మారుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నానాటికి దిగజారుతోంది. ఉపాధ్యాయులు తరగతి గదిలో ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వక్తిగత సామర్థ్యాలను అంచనా వేసి సరైన దిశగా నడిపిస్తేనే వారు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవడానికి సాధ్యపడుతుంది. అలాంటి వాటికి సమయం ఇవ్వకుండా, కనీసం బోధనకు అవకాశం ఇవ్వకుండా టీచర్లపై యాప్‌లు, బోధనేతర భారం వేయడాన్ని నిలిపివేసి, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

డిఎస్‌ఆర్‌వి ప్రసాద్

వేతనాలు చెల్లించకుంటే ఉద్యమం ఉధృతం : సిఐటియు

- కొనసాగిన అంబేద్కర్ స్మృతివనం కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన



ప్రజాశక్తి-విజయవాడ : అంబేద్కర్ స్మృతివనంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సిఐటియుకు అనుబంధంగా ఉన్న సంఘాలను ఐక్యం చేసి ఆందోళనను ఉధృతం చేస్తామని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. 9 మాసాల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని కార్మికులు చేస్తున్న ఆందోళన శనివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు, కాంట్రాక్టర్ అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 9 రోజులుగా వివిధ రూపాల్లో కార్మికులు ఆందోళన చేస్తున్నా అధికారులుగానీ, కాంట్రాక్టర్‌గానీ స్పందించకపోవడం సరికాదన్నారు. తొమ్మిది నెలలుగా జీతాలు లేకపోవడంతో కార్మికుల కుటుంబాలు పస్తులండే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కనీసం పారిశుధ్య కార్మికులకు, కాపలాదారులకు కూడా వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి, కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మహిళ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంబేద్కర్ స్మృతి వనంలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్, అధికారులు వేధింపులకు గురి చేయటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులకు జీతాలు ఇచ్చే విధంగా చర్యలను తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆర్కే సర్వీస్ కాంట్రాక్టర్ రవికిరణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి యం.బాబూరావు, కాంట్రాక్ట్ కార్మికులు సిహెచ్.విజయ్ కుమారి, పి.మేరీ, ఎం.సుజాత, కె.అనూష, ఎం.దీపిక, డి.హరిత, పి.సత్యవతి, మల్లిక, ఎస్.కె జహిందా, మణెమ్మ, లాము ధయమణీ, తదితరులు పాల్గొన్నారు.

రైతు సాధికారతే లక్ష్యంగా పథకాలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు సరికొత్త పథకాలు ప్రవేశపెడుతున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో రూ.24 వేల కోట్లతో ధన్ ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకంతోపాటు రూ.11,440 కోట్లతో పప్పు ధాన్యాల్లో ఆత్మనిర్భరతా మిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ జి.లక్ష్మీశ వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్వయంసమృద్ధి, సుస్థిర ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయని.. వీటిపై అవగాహన



పెంపొందించుకొని సద్విని యోగం చేసుకోవడం ద్వారా సాగును లాభసాటిగా మార్చుకొని, ఆర్థికంగా ఎదగొచ్చని పేర్కొన్నారు. జిల్లాలో రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా కూడా ప్రోత్సహిస్తున్నామని తెలి పారు. విజయవాడ నగరంలోని రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘ భవనం (రైతు నిలయం) నుంచి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఏర్పాట్లు చేయగా.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ జ్యోత్స్న, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 3 నుండి ప్రపంచ 3వ తెలుగు మహాసభ

- 'మన అమరావతి' కళా కృతులకు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచ మూడో తెలుగు మహాసభను వచ్చే ఏడాది జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరు జిల్లా అమరావతిలోని శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, కార్యదర్శి ధవేజి , ముఖ్య సమన్వయకర్త పి. రామచంద్ర రాజు, సహ సమన్వయ కర్త వి.విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. 'మన అమరావతి' పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం, ఆంధ్రప్రదేశ్ కీర్తి, పర్యావరణం, ప్రకతి సౌందర్యం వంటి అంశాలను ప్రతిబింబించే 'చిత్రకళా కృతులను" ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలు అంగీకరింపబడని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనే కళాకారునికి ప్రశంసా పత్రం, మహాసభల అభినందన పతకం అందజేస్తామని తెలిపారు. చిత్రకారులు తమ చిత్రాలను డిసెంబరు 15వ తేదీ వరకు పంపవచ్చని తెలిపారు. ఎస్.విజయ్ కుమార్, సమన్వయకర్త, చిత్ర కళా ప్రదర్శన 'మన అమరావతి' 202, సత్యవతి హోమ్స్, కనకమేడల కన్వెన్షన్ ఎదురుగా, మెయిన్ రోడ్, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు - 522006 చిరునామాకు పంపాలని కోరారు. వివరాలకు సెల్ నెంబరు: 9849503860 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

డీసిల్టింగ్ పనులు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : వర్షపు నీరు ఎక్కడా నిలబడకుండా ఉండటానికి వీలుగా నగర వ్యాప్తంగా డీసిల్టింగ్ పనులు జరగాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఆయా శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షా కాలంలో రోడ్లపై నీరు నిలబడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్, ఫైవ్ రూట్, బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు వెళ్లే సర్వీసు రోడ్డు ప్రాంతాలలో పూర్తి స్థాయిలో డీసిల్టింగ్ పనులను నిర్వహించాలని తెలిపారు.